# Visit of External Affairs Minister to the Arab Republic of Egypt (October 15-16, 2022)

October 13, 2022

# అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్టులో విదేశీ వ్యవహారాల మంత్రి పర్యటన (అక్టోబర్ 15-16, 2022)

అక్టోబర్ 13, 2022

1. ఈజిప్ట్ విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ సమేహ్ హసన్ షౌక్రీ ఆహ్వానం మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ 2022 అక్టోబర్ 15-16 తేదీల్లో అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్టులో అధికారికంగా పర్యటించనున్నారు. ఆయన ఈజిప్టులో ద్వైపాక్షిక పర్యటన జరపడం ఇదే తొలిసారి.

2. ఈ పర్యటన సందర్భంగా, ఇరు దేశాల ప్రయోజనాలు ఇమిడి ఉన్న ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఈజిప్టు విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ సమేహ్ షౌక్రీతో ఈఏఎం చర్చించనున్నారు.

3. ఈజిప్టులో ఉంటున్న విద్యార్థులతో పాటు మిగతా భారతీయులతో ఈఏఎం సమావేశమవుతారు. ఈజిప్టు, భారత వ్యాపార వర్గాలతో సమావేశంలో ప్రసంగిస్తారు.

4. చారిత్రక, సాంస్కృతిక వారసత్వాల నేపథ్యంలో భారత్, ఈజిప్టు మధ్య సుహృద్భావ మరియు స్నేహపూర్వక సంబంధాలు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు అవుతున్నాయి. 2022-23లో జీ-20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న సందర్భంగా ఈజిప్టు 'అతిథి దేశం'గా ఆహ్వానించబడింది.

5. ఆఫ్రికాలో భారత్‌కు అతి పెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశాల్లో ఈజిప్టు కూడా ఒకటి. ఈ పర్యటన సందర్భంగా ద్వైపాక్షిక వాణిజ్యం, వ్యాపారం, పెట్టుబడులపై కూడా ప్రధానంగా చర్చించనున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో భారత్-ఈజిప్టు మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం అత్యధికంగా 7.26 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈజిప్టులో భారత్ 3.15 బిలియన్ డాలర్ల పైగా పెట్టుబడులు పెట్టింది. 50 పైగా భారతీయ కంపెనీలు ఈజిప్టులో తయారీ, రసాయనాలు, ఇంధనం, మౌలిక సదుపాయాలు, రిటైల్ తదితర రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

6. ద్వైపాక్షిక మరియు బహుళపక్ష సంబంధాలను సమీక్షించుకునేందుకు ఇంకా పరస్పర ప్రయోజనాలు ఇమిడి ఉన్న అనేక అంశాల గురించి ఈజిప్టు నేతలతో అభిప్రాయాలను పంచుకునేందుకు ఈఏఎం ఈజిప్టు పర్యటన దోహదం చేయనుంది. పరస్పర సహకారాన్ని మరింతగా పెంచుకునేందుకు అలాగే ద్వైపాక్షిక భాగస్వామ్యంలో మరిన్ని కొత్త అంశాలను చేపట్టగలిగే అవకాశాలను పరిశీలించేందుకు ఈ పర్యటన ఒక అవకాశాన్ని అందించనుంది.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్13, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.